సంక్షేమం, అభివృద్ధే సీఎం లక్ష్యం

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి
- 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమానికి భారీ స్పందన



ఈ ఫోటోలో కనిపిస్తున్న మహిళ పేరు బూదెప్పగారి గొల్ల గంగమ్మ. ఊరు రాయదుర్గం మండలంలోని మలకాపురం గ్రామం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన మూడున్నరేళ్లలో పంటల బీమా ద్వారా రూ.20,369, వైఎస్సార్ ఆసరా ద్వారా 10,562, వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రూ.50,000 , వైఎస్సార్ చేయూత ద్వారా రూ.56,250, వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా రూ.82,000, వైఎస్సార్ సున్నా వడ్డీ ద్వారా రూ.2,867 తన కుటుంబానికి మొత్తం రూ.2,22,048 లబ్ధి చేకూరిందని సంతోషం వ్యక్తం చేసింది.



కుందుర్పి: మహంతపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



రాయదుర్గం రూరల్: వృద్ధురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు

కుందుర్పి: ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. బుధవారం మండలంలోని మహంతపురం గ్రామంలో స్థానిక నాయకులు, అధికారులతో కలసి మంత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అధికారం చేపట్టిన మూడున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, నాడు–నేడు, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు తదితర బృహత్తర పథకాలు అమల్లోకి తెచ్చి రాష్ట్ర ప్రజల ఆర్థిక పురోగతికి తోడ్పాటు నందించారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించిన టీడీపీ నాయకులు గ్రామాల్లో అమాయకులచేత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించడం సిగ్గుచేటన్నారు. ఉదయం కుందుర్పి మీదుగా బెంగళూరు వెళ్లే ఆర్టీసీ సర్వీసును పునరుద్ధరించాలని, మహంతపురం –మండలపల్లికి రోడ్డు సౌకర్యం కల్పించాలని మంత్రిని ప్రజలు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపీటీసీ సభ్యుడు ఈరన్న, ఆర్‌బీకే మండల చైర్మన్ క్రిష్టారెడ్డి, సర్పంచులు జగన్, అతావుల్లా, రామూర్తి, ప్రభాకర్, విజయ్, గంగాధర, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, నాయకులు బోయ హనుమంతరాయుడు, పోతిరెడ్డి, ఈరన్న, ఓబుళేసు, నాగభూషణ, అంగడి రామకృష్ణ, చిన్న ఓబుళేసు, బొమ్మలింగ, తిప్పేస్వామి, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న ధ్యేయం

రాయదుర్గం రూరల్: కులమతాలు పార్టీలకతీతంగా , అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని జుంజురాంపల్లి సచివాలయ పరిధిలోని మలకాపురం గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షమే పథకాల బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో 98 శాతం హామీలు నెరవేర్చారన్నారు. కులమతాలు, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. టీడీపీని గెలిపిస్తే పథకాలు ఉండవని, జన్మభూమి కమిటీల ద్వారా మళ్లీ దోపిడీలకు పాల్పడతారన్నారు. కార్యక్రమంలో జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి , మండల కన్వీనర్లు హొన్నే మల్లికార్జున, బోయ మంజునాథ, జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున, ఎంపీటీసీ మఠం సురేష్ , రేకులకుంట సర్పంచ్ ఎర్రిస్వామిరెడ్డి, నాయకులు శివారెడ్డి, మలకాపురం నాగరాజు, గోపాల్ , దొణతిమ్మప్ప, జుంజురాంపల్లి మఠం మంజునాథ, జగదీష్ స్వామి, హనుమంతరాయుడు, కొల్లన్న, కెంచానపల్లి బుజ్జి, తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ కొండయ్య, ఈఓపీఆర్డీ రఘురామారావు, ఏఓ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడమే సీఎం జగన్ ఆశయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కణేకల్లులోని ఇందిరమ్మ, మత్స్యకార్మికుల కాలనీలో బుధవారం సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. విప్ కాపు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. జగన్ సీఎం అయినప్పటి నుంచి సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే వస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలిచి రుణం తీర్చుకుంటామని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఒకే ఒక్కఛాన్స్ ఇవ్వండంటూ టీడీపీ మాయగాళ్లు... మోసగాళ్ల మీ వద్దకొస్తే నమ్మొద్దని విప్ కాపు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచు పెద్దదేవర నబీషా, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు మాబుపీరా, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణ, నాగరాజు, హనుమంతరావు, ఆర్కేబద్రీ, చిన్న సర్మస్, చంద్రశేఖర్‌రెడ్డి, నేసే రఘు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

రాయదుర్గం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భూముల రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని కళ్యాణదుర్గం ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన కణేకల్లు, బొమ్మనహాళ్, డి హీరేహాళ్, రాయదుర్గం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో మండల, గ్రామ సచివాలయాల సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా వందేళ్ల తర్వాత ఏపీలో మాత్రమే భూ రీ సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం ద్వారా రీ సర్వే హద్దురాళ్లు, గ్రౌండ్ వాల్యుయేషన్, మ్యుటేషన్ల పరిష్కారం, దేవదాయ, గ్రామ కంఠం భూముల తొలగింపు తదితర అంశాల పురోగతిపై గ్రామాల వారీగా ఆర్డీఓ సమీక్షించారు. సర్వే కొలతల్లో వ్యత్యాసం, పొరపాట్లు, విమర్శలకు తావివ్వకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, సర్వే డీటీలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

బధిర విద్యార్థుల్లో నైపుణ్యత వెలికితీయాలి

మూగ, చెవిటి, అవిటి, బుద్ధిమాద్యంతో బాధపడే బధిర విద్యార్థుల్లో నైపుణ్యత వెలికితీసేలా స్వచ్ఛంద సంస్థలు పాటు పడాలని ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని భంభం స్వామి ఆశ్రమం సమీపాన నిర్వహిస్తున్న బధిర పాఠశాలను అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ హ్యాండీక్యాప్డ్ అధికారితో కలసి ఆర్డీఓ సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ, యోగా ఇతర విషయాలపై స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఉపాధి పనులు కల్పిస్తాం

కళ్యాణదుర్గం రూరల్: జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పిస్తామంటూ డ్వామా పీడీ వేణుగోపాలరెడ్డి భరోసానిచ్చారు. ఏపీడీ రమేష్ నాయక్, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలాజీ, ఏపీఓ ఓబిరెడ్డితో కలసి బుధవారం ఆయన కళ్యాణదుర్గం మండలం పాలవాయి గ్రామాని సందర్శించి, ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఎవరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా సంక్రాంతి పండుగ తర్వాత అందరికీ వారివారి పరిధిలో ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. రోజుకు సగటున రూ.250 కూలి దక్కేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సకాలంలో కొలతలు తీసి కూలి చెల్లిస్తామన్నారు. డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద పండ్ల మొక్కలు నాటుకున్న తమకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన త్వరలోనే అందరికీ బిల్లులు చెల్లిస్తామని హామీనిచ్చారు.

మెగాజాబ్ మేళాకు భారీ స్పందన

కళ్యాణదుర్గం: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, సీడాప్, జవహర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్తంగా బుధవారం కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాకు అభ్యర్థులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సుమారు 750 మంది నిరుద్యోగులను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ప్రైవేట్ బ్యాంకింగ్ సర్వీసెస్, ఆడిట్ అసిస్టెంట్స్, ఫార్మసీ, ఫర్టిలైజర్ మార్కెటింగ్ తదితర కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూ చేశారు. అర్హత సాధించిన 274 మంది అభ్యర్థుల్లో 163 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, అధ్యాపకులు శేషయ్య, జీఎల్ఎన్ ప్రసాద్, చంద్రశేఖర్, సూర్య నాగిరెడ్డి, సుధాకర్, జేకేసీ మెంటర్ అనిల్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఆనంద్ రాజ్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ మహేష్, జగన్, డీఆర్‌డీఏ జాబ్స్ జిల్లా మేనేజర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు 'జగనన్న తోడు'




డి హీరేహాళ్ : లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు




బొమ్మనహాళ్: చెక్కు అందజేస్తున్న ఎంపీపీ పద్మ, అధికారులు

డీహీరేహాళ్(రాయదుర్గం)/బొమ్మనహాళ్/బెళుగుప్ప/వజ్రకరూరు: చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో మాత్రమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న తోడు లాంటి గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారని మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైఎస్సార్‌సీపీ డీహీరేహాళ్ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సర్పంచ్ లక్ష్మి అన్నారు. డి హీరేహాళ్ మండల కేంద్రంలో మంగళవారం ఎంపీడీఓ భాస్కర్‌బాబు, వైకేపీ ఏపీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రూ.10 వేలు విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులే రహంతుల్లా, సింగాడి జగదీష్, రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు బోయ మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు ఎర్రిస్వామి, తిప్పేస్వామి, వైస్ సర్పంచ్ మల్లికార్జున, వైకేపీ సీసీ, లబ్ధిదారులు పాల్గొన్నారు. అలాగే బొమ్మనహాళ్‌లో నిర్వహించిన జగనన్నతోడు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, ఏపీఎం సురేఖ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ యోగేశ్వరరెడ్డి, సీసీలు, తదితరులు పాల్గొన్నారు. బెళుగుప్పలో నిర్వహించిన సమావేశంలో వైకేపీ ఏపీఎం రామ్‌మోహన్, మండల పరిషత్ ఏఓ దామోదర్, రవితేజ మండల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ముంతాజ్, సీసీలు నారాయణప్ప, రామప్రభు, రాధ, వ్యవసాయ అనుబంధ విభాగాల సీసీ మల్లికార్జున పాల్గొన్నారు. వజ్రకరూరులో ఎంపీపీ రమావత్‌దేవి, వైకేపీ ఏపీఎం గుణశ్యాం, ఎంపీడీఓ చంద్రమౌళి , సీసీలు ఓబులేసు, రామాంజినేయులు, ఖాజా, నారాయణస్వామి తదితరులు జగనన్న తోడు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.



బెళుగుప్ప: మంజూరు పత్రాలను అందిస్తున్న వైకేపీ ఏపీఎం రామ్‌మోహన్, ఏఓ దామోదర్



వజ్రకరూరు: లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమావత్‌దేవి

హోరాహోరీగా 'ఆర్‌వైఎస్ఎల్' పోటీలు

రాయదుర్గంటౌన్: వైఎస్సార్‌సీపీ యువనేత కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్(ఆర్‌వైఎస్ఎల్) క్రీడాపోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బుధవారం ఉత్కంఠంగా సాగిన క్రికెట్ పోటీల్లో నాలుగు జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. మరోవైపు కబడ్డీ, వాలీబాల్ పోటీలు పోటాపోటీగా జరుగుతున్నాయి. సెమీఫైనల్‌కు చేరుకున్న ఆర్డీజీ ఫ్రెండ్స్ 11 జట్టు, శాంతినగర్ బీ జట్టు, గౌనికుంట జట్టు, గుమ్మఘట్ట లయన్స్ జట్టును కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సాహిస్తూ క్రీడాకారులను వెలికితీయడమే రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్ ముఖ్య లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు ఓబ నాగరాజు, బషీర్, మురళి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, శివరాజ్, అమ్రరేష్ పాల్గొన్నారు. అలాగే బుధవారం రాత్రి రాయదుర్గంలో ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరుగుతున్న హాకీ మ్యాచ్ చూసేందుకు భారీ సంఖ్యలో యువత తరలివచ్చారు. ఈ నెల 14న ఆర్‌వైఎస్ఎల్ ఫైనల్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, కౌన్సిలర్ ఫకృద్దీన్, వార్డు ఇన్‌చార్జ్ బషీర్ అహ్మద్, ఆర్గనైజరు పాల్గొన్నారు.



క్రీడాకారులతో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించండి

కళ్యాణదుర్గం: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా వృత్తి విద్యా అధికారిణి పద్మప్రియ సూచించారు. స్థానిక కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల, నార్త్ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులపై ఆమె ఆరా తీశారు. పదిలో వంద శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఆమె పట్టణంలోని శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 7వ తరగతి వరకు మాత్రమే తరగతుల నిర్వహణకు అనుమతులున్నా.. 10వ తరగతి వరకూ భారీగా అడ్మిషన్లు చేసుకోవడంపై నిర్వాహకులపై మండిపడినట్లు సమాచారం.

క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం రూరల్: మండలంలోని జంజురాంపల్లిలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గురువారం ఉదయం 7 గంటలకు, రేకులకుంటలో మధ్యాహ్నం 2 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విద్యావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున, ఎంపీడీఓ కొండయ్య బుధవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు , నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

కుందుర్పి: మండలంలోని నిజవల్లిలో గురువారం ఉదయం ఏడు గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి బుధవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి

కళ్యాణదుర్గం రూరల్: ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కోరారు. కళ్యాణదుర్గంలో బుధవారం సీపీఐ నియోజకవర్గ స్థాయి సమావేశం ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని వాపోయారు. దీంతో పోరాటాలు చేయక తప్పదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, కార్యవర్గ సభ్యులు ఎండీ సంజీవప్ప, మహదేవ, నరసింహులు, ఓంకార్, నాగరాజు నాయక్, ఆంజనేయులు, హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై 19 నుంచి అభిప్రాయ సేకరణ

కళ్యాణదుర్గం: ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకూ విద్యుత్ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శేషాద్రి శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 2023–24 ఏడాదికి సంబంధించిన టారిఫ్ పెంపుదలపై ప్రజలు, రైతులు అభిప్రాయాలను తెలపాలని ఆయన సూచించారు.

నేడు 'విజయ సంకల్పయాత్ర'

ఉరవకొండ రూరల్: మండలంలోని లత్తవరం తండాలో గురువారం) వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర నిర్వహిస్తామని పార్టీ రూరల్ కన్వీనర్, వైస్ ఎంపీపీ వెలిగొండ నరసింహులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఉరవకొండలోని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఇంటి వద్ద నుంచి లత్తవరం మీదుగా, లత్తవరం తండా వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం లత్తవరం నుంచి లత్తవరం తాండా వరకూ రూ.1.35 కోట్లతో నిర్మించే 2.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు, రూ.5 లక్షలతో ఏర్పాటు చేసే ఆర్ఓ ప్లాంటు నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పి.హేమలత ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఇంటి లోగిళ్లలో రంగవల్లులతో హరిదాసు, గంగిరెద్దు, రైతుల సంప్రదాయ దుస్తులతో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆమె సంక్రాంతి పండుగ విశిష్టత, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా

బెళుగుప్ప: మండలంలోని నరసాపురం వద్ద జాతీయ రహదారిపై బుధవారం అనంతపురం నుంచి రాయదుర్గం వైపు వెళ్తున్న గ్యాస్ సిలిండర్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. సిలిండర్లు నిండుగా ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఒక్క సిలిండర్ కూడా పేలకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్టయింది. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కాగా ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ



వెంకటరామిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: మండలంలోని జల్లిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత వెంకటరామిరెడ్డి రెండు రోజులు క్రితం గుండెనొప్పి రావడంతో అనంతపురంలోని సవీరా ఆస్పత్రిలో చేరాడు. విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ఆస్పత్రికి వెళ్లి అతడిని పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. ఆ పార్టీ నేతలు సీపీ వీరన్న, బైరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కళ్యాణదుర్గం: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

జూదాలపై నిఘా

కళ్యాణదుర్గం రూరల్: జూదాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు రూరల్ ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఈమేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎక్కడైనా జల్లికట్టు, కోడిపందేలు, జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

19న మండల సమావేశం

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 19న మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా బుధవారం తెలిపారు. సమావేశానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు వరిగడ్డి వేలం

కణేకల్లు: కణేకల్లు అగ్రికల్చర్ ఫారంలో 140 ఎకరాలకు సంబంధించిన వరిగడ్డిని గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు అగ్రికల్చర్ ఫారం ఆఫీసులో వేలం నిర్వహించనున్నట్లు ఏడీఏ రవి బుధవారం తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు మధ్యాహ్నం 12 గంటల్లోపు ఏడీ అగ్రికల్చర్ ఫారం, కణేకల్లు పేరున రూ.లక్ష డీడీ తీయాలన్నారు. డీడీని కార్యాలయంలో సమర్పించి వేలంలో పాల్గొనాలన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

కళ్యాణదుర్గం రూరల్: భైరవానితిప్ప–కుందిర్పి బ్రాంచ్ కెనాల్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరారు. స్థానిక వివేకానంద ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆర్‌వీవీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాజశేఖర్, రాయలసీమ విద్యావంతుల రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్, రాజు, సీపీఎం నాయకుడు అచ్యుత్, పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని రైతుల సమస్యపై చర్చించారు.

హైకోర్టు ఆదేశాలు పాటించాలి

రాయదుర్గం రూరల్: పట్టణ పరిధిలోని మొలకాల్మూరు రోడ్డులో సర్వే నెంబర్ 516–2 లో ఉన్న పోరంబోకు భూమిలో నిరుపేదలైన వారికి ఇంటిస్థలాలని ఇచ్చిన హైకోర్టు ఆదేశాలను పాటించాలని వివిధ కులసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేశారు. దొమ్మర సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, బీఎస్పీ తాలూకా కార్యదర్శి ఉలుగప్ప, బంజారా సంఘం తాలూకా అధ్యక్షురాలు జ్యోతిబాయి మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా 516–2 సర్వే నెంబర్ భూమిని పేదల ఇంటి స్థలాలకు కేటాయించాలని కోరుతున్నామన్నారు. కలెక్టర్ ఆదేశాలు జారీచేసినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని హైకోర్టును ఆశ్రయించామన్నారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు స్పందించడం లేదన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఆ ప్రభుత్వ భూమిలో ఉలిగమ్మ యల్లమ్మ సంఘసభ్యులతో పాటు ఇప్పటికే అర్జీలు ఇచ్చిన నిరుపేదలైన 200 కుటుంబాలకు రెండు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలివ్వాలని వారు కోరారు. అనంతరం వారు తహసీల్దార్ మారుతిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళు శిల్పకు వినతిపత్రం అందజేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లి సమీపంలో బోయ నరేశ్ అనే వ్యక్తి నుంచి 30 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సునీత బుధవారం తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు.

వైభవంగా గ్రామదేవత జాతర

కణేకల్లు: మండలంలోని పెనకలపాడులో బుధవారం ఊరిదేవర (జాతర) అంగరంగ వైభవంగా నిర్వహించారు. 13 ఏళ్లకోసారి ఊరిదేవర జరుపుకోవడం ఆనవాయితీ. మారెమ్మదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక అమ్మవారిదేవర పోతును బలిచ్చారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్ తదితరులు వేడుకలకు హాజరయ్యారు. కార్యక్రమంలో బీఎస్ఆర్ బ్రదర్స్ రెడ్డపరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, సర్పంచు నాగమణి, ఎంపీటీసీ కమలమ్మ, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ ఎంపీటీసీ రమణరెడ్డి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎరడికెర, ఎస్.కోనాపురం గ్రామాల్లో కొల్లపురమ్మ , సవారమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి గ్రామాల్లోని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఎరడికెరలో ఉట్ల పరుష నిర్వహించారు. కాగా ఎస్.కోనాపురం గ్రామంలో సవారమ్మ జాతరకు వైఎస్సార్‌సీపీ నాయకుడు గంగాధరప్ప ఆహ్వానం మేరకు ఎంపీ తలారి రంగయ్య హాజరయ్యారు.

సంక్షిప్త సమాచారం

విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

వజ్రకరూరు: ప్రభుత్వం విద్యా, వైద్యానికి పెద్దపీట వేసిందని సీహెచ్ఓ గంగాధర్ అన్నా రు. బుధవారం మండలంలోని రాగులపాడు గ్రామంలోని వైఎస్సార్ క్లినిక్‌లో పీసీ-పీఎన్‌డీటీ గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీసీ-పీఎన్‌డీటీ గ్రామ కమిటీ కన్వీనర్‌గా ఏఎన్ఎం లక్ష్మిని ఎంపిక చేశారు. కమిటి సభ్యులుగా అమృత(ఎంఎల్‌హెచ్‌పీ), శ్రీవాణి(మహిళా పోలీస్), లక్ష్మీదేవి(అంగన్‌వాడీ కార్యకర్త), ఆశా కార్యకర్త ఎంపికయ్యారు. ఆడపిల్ల ప్రాముఖ్యత, లింగ వివక్ష, వ్యాధి నిరోధకటీకాలు, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యత, ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, 108 సేవలు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ తదితర అంశాలపై సీహెచ్‌ఓ వివరించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ శ్రీరాములు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయ ఆవరణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

కూడేరు: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా తెలిపారు. బుధవారం ఆవరణలో ఉన్న చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను జేసీబీతో తొలగింపజేశారు. వారు మాట్లాడుతూ ఆవరణలో పబ్లిక్ జిమ్ ఉందని, దాని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే దెబ్బతిన్న ప్రహరీకి మరమ్మతు చేయిస్తామన్నారు. స్థానికులెవరైనా ఆవరణలోకి చెత్తాచెదారం వేస్తే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని ఎర్రితాతస్వామి ఆలయ సమీపంలో బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు, ఆవులెన్న సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. ఎర్రితాత ఆలయ సమీపంలోని హనకనహాల్ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముదిగల్లు గ్రామానికి చెందిన అనిల్‌కు తీవ్రగాయాలవడంతో అనంతపురంలోని ఆస్పత్రికి తరలించారు. అలాగే కర్ణాటకకు చెందిన రమేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మరో ప్రమాదంలో ఆవులెన్న సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు కుందుర్పి మండలం బోదపల్లికి చెందిన మారెన్న, గంగన్న, ఆటోలో ప్రయాణిస్తున్న తిమ్మగానిపల్లికి చెందిన తిమ్మన్నకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని అనంతపురం ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదాల ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ రామకృష్ణయ్య తెలిపారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

ఉరవకొండ/బొమ్మనహాళ్/కంబదూరు/వజ్రకరూరు: స్వాతంత్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉరవకొండ, బొమ్మనహాళ్, కంబదూరు, వజ్రకరూరులో ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం వడ్డెర్లు అన్నీ రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం స్పందించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, ఆ కులస్తులు పాల్గొన్నారు.